01ATP03F_01ATP03F.qxd 03-10-2024 PM 10:51 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 04 అక్టోబర్ 2024 పేజీలు : 04

## లండన్‌లో అవార్డు అందుకున్న
# కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని

**- అమిలినేనికి అన్ని రంగాల నుంచి శుభాకాంక్షలు వెల్లువ**



అవార్డును చూపుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అక్టోబర్ 2న భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ వారు యూకేలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2 బుధవారం గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్‌షిప్ అవార్డును కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అందుకున్నారు. యుకెలో ప్రతి సంవత్సరం గాంధీ జయంతిరోజు మహాత్మాగాంధీ లీడర్‌షిప్ అవార్డును ప్రధానం చేస్తారు. అందులో భాగంగానే నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ఈ అవార్డు అందుకున్నారు. ఈ రోజు మేధావుల మధ్యన మహాత్మా గాంధీ లీడర్‌షిప్ అవార్డు అందుకున్న ఎమ్మెల్యేకి కళ్యాణదుర్గం నియోజకవర్గం తరుపున శుభాకాంక్షలు.

## కుళ్లాయప్ప కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం
**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

శింగనమల, అక్టోబర్ 3 ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బాధిత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతుడు కుళ్లాయప్ప కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. కుళ్లాయప్ప కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## గుంతలమయమైన రహదారి మరమ్మత్తు పనులను చేపట్టండి
**- మున్సిపల్ అధికారులను ఆదేశించిన కందికుంట**



మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీలోని హిందూపురం క్రాస్‌లో గుంతల మయంగా మారిన రహదారి పనులను చేపట్టాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ కుమార్‌ను ఆదేశించారు. గురు వారం గుంతలమయంగా మారిన రహదారిని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రయాణికులు గుంతలమయమైన రహదారితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పనులను వారం లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాఖాలో
# మంచి జరిగేనా..?
**- వంద రోజుల్లో 200 వైఫల్యాలా..?**

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

చాలా రోజుల తరువాత ఉరవకొండకు మంత్రి పదవితో మంచి రోజులు వచ్చాయని అక్కడి ప్రజలు ఆనందపడ్డారు.. అయితే మంత్రి ఇలాఖాలో మంచి జరిగేనా అన్నట్టుగా తయారైంది.. ఇక పోతే వందరోజుల పండుగలను జరుపుతున్న కూటమి ప్రభుత్వం వందరోజుల్లో 200 వైఫల్యాలను మూట గట్టుకుందని వైఎస్ఆర్‌సిపి టియుసి రాష్ట్రప్రధాన కార్యదర్శి కెవి.రమణ పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి, వెల్లువెత్తుతుందని వేయి కళ్లతో ఎదురుచూశారు. అంతలోనే వెన్ను విరిగి మీద పడ్డట్లు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడు నెలల ప్రోగ్రెస్ పరిశీలిస్తే, ఉరవకొండ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా తనకు ఓటు వేయ లేదనే నెపంతో సాధారణ ప్రజలు, బడుగు బలహీన వర్గాలపై కక్షతో దాడులు చేస్తూ మారణకాండ సృష్టించారన్నారు. సాక్షాత్తు ఉరవకొండ మేజర్ పంచాయితీ ఉపసర్పంచు ఇంటిపై దాడి, మోపిడి గ్రామ సర్పంచు ఇంటి ఆవరణలో ఉన్న పండ్ల మొక్కలను కసిగా నరికివేయడం, ఛాయాపురంలో మధ్యాహ్నం భోజన పథకం మహిళలను అవమానం చేసి ఆత్మహత్యకు గురి చేయడం, వైసిపి లీడర్ అని భావించి తన ఇంటి ఆవరణలో ఉన్న మోటార్ సైకిల్‌కు నిప్పు పెట్టడం, లత్తవరం గ్రామంలో ఉప సర్పంచు ఉన్నఫలంగా తొలగిపోవాలని ఊరిపైనే దాడి చేయించి, ఎస్సీ, ఎస్టీలను పురిగొలిపి ప్రత్యర్థులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పెట్టించడం, ఈ దాడులన్నీ వారే చేసి ప్రత్యర్థులపై తిరిగి కేసులు పెట్టడం వంటివి జరుగుతున్నాయన్నారు. మంత్రి వీటిని అరికట్టడానికి బదులు మరింత పెద్ద ఎత్తున ప్రోత్సహించడం, ప్రత్యర్థులను తుదముట్టించడానికి ఏకంగా పనిచేసే పోలీసు అధికారులను తెచ్చిపెట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయడం, ముస్తూరులో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై దాడి చేసి, ఫర్నీచర్ ధ్వంసం చేయడంతోపాటు నేమ్‌బోర్డులను పగులగొట్టి లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, యానిమేటర్లను, ఏఎన్ఎంలను నిర్దాక్షిణ్యంగా తొలగించి అయిన వారిని నియమించుకొనే సందర్భంలో కూటమిలో ఉన్న మూడు పార్టీలు ముఖ్యంగా టిడిపిలోనే, ఒకరికి ఒకరు పోటీలుపడుతుండడం ద్వారా కూటమి మండలంలోని ఒక గ్రామంలో ఎటూ తేల్చుకోలేక ఎఫ్‌పిషాప్‌ను సచివాలయంలోనే నిర్వహించడం, క్రింది స్థాయి ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలతో మూడు నెలలుగా పింఛన్ల పంపిణీ మినహా, ముచ్చటగా మూడు మంచి పనులు కూడా జరగలేదన్నారు. వర్షాలు లేక ఖరీఫ్ మొత్తం దెబ్బతినడం రైతు భరోసా కూడా చెల్లించక రైతులు దిక్కుతోచక, కూలీలకు ఉపాధి పనులు కూడా కల్పించకపోవడం పట్ల ఆకలితో అలమటిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులపై విచారణల పేరు మీదుగా స్థానిక టిడిపి నాయకులు బ్లాక్ మెయిలింగ్, బెదిరింపులకు పాల్పడుతూ పంచాయితీ నిధులతో చేయాల్సిన పనులు కూడా ఆగిపోయాయి. ఈ భయానక పరిస్థితులను చూసి, అక్కడి ప్రజలు, ఈ సంస్కృతి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో గ్రామ గ్రామాన ఫ్యాక్షన్ ప్రారంభమై ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని, బ్రతుకుతారన్నారు. కష్టమైన వలసలు పోవాల్సి వస్తుందని మంత్రి పదవితో మా బ్రతుకులు మారతాయనుకుంటే భయం గుప్పెట్లో బ్రతకాల్సిన పరిస్థితులు దాపురించాయని, తాము అనుకున్న దొకటి, అయినది ఒకటని ఈసడించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అమాత్యులు ఉరవకొండపై దృష్టి పెట్టి వాస్తవ దృక్పథంతో ప్రజలకు అండగా నిలబడి ఖర్చులు కార్పణ్యాల విష సంస్కృతికి చరమగీతం పాడి, తాము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై దృష్టి పెట్టి మంచి పరిపాలన అందించాలని లేని పక్షంలో వైఎస్ఆర్‌సిపి ప్రజల పక్షాన నిలబడి ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటాలకు సిద్ధం అవుతుందని వైఎస్ఆర్‌సిపి టియుసి రాష్ట్రప్రధాన కార్యదర్శి కెవి.రమణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర -2047 విజన్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు కృషి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

స్వర్ణాంధ్ర -2047కు సంబంధించి జిల్లా, మండల కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు అధికారులు కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు వందరోజుల ప్రణాళికలపై వివిధ అంశాలపై సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, సిపిఓ విజయ్‌కుమార్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 100రోజుల ప్రణాళిక లక్ష్యాన్ని అక్టోబర్ 30 లోపు సాధించాల న్నారు. తొలుత మండల, మున్సిపల్ సౌథయిలో యాక్షన్ ప్లాన్ రూపొందించాలి, ప్రత్యేక అధికారులు వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. రానున్న 5 యేళ్ళలో 2024-25 నుండి 2028-29 వరకు విజన్ ప్లాన్‌కు నివేదిక సిద్ధం చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాలు, పరి శ్రమలు, మానవ వనరులు, వైద్యం, విద్యావిధానం, నైపుణ్యాభివృద్ధి, వంటి అంశాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా సహకార, పిసిబి, రెవెన్యూ, మైనారిటీ, హౌసింగ్, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలు ఈ 100 రోజుల ప్లాన్‌లో జీరోగా ఉండరాదన్నారు. యేడాదికి 15% వృద్ధి సాధించే దిశగా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మడకశిర నియోజకవర్గంలోని గుండుమల పర్యాటకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు వివిధ నివేదికలు సిద్ధం చేయాలని ప్రతిపాదనలు త్వరితగతిన పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి చంద్రశేఖర్, సెరికల్చర్ అధికారి పద్మావతి, వసతి గృహసంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్, మోహన్‌రావు, హౌసింగ్ పిడి వెంకటనారాయణ, ఆర్‌డబ్ల్యూసి అధికారి మల్లికార్జున, డిఎంహెచ్ఓ మంజువాణి, డిఇఓ మీనాక్షి, ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి, డిఆర్‌డిఎ ఎపిడి నరసయ్య, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, ఎపిఐసిసి నీ సహాని, ఎపిఎంఐసి పిడి సుదర్శన్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశమైన నగరపాలక సంస్థ కమీషనర్ నాగరాజు



అధికారులతో మాట్లాడుతున్న నగరపాలక కమీషనర్ నాగరాజు

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కమీషనర్ నాగరాజు, డిప్యూటి కమీషనర్ ఎం.వెంకటేశ్వర్లు అనంత నగర పాలకసంస్థలోని అన్ని విభాగాల అధికారులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగులు సమయానికి హాజరు కావాలని ఖచ్చితంగా మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల నుండి జిల్లా కలెక్టర్ నుండి వచ్చే ప్రజా సమస్యలను అత్యంత ప్రధాన్యతతో సత్వరమే పరిష్కరించాలన్నారు. అలాగే ఏఎంసిలో నిర్వహించే మీకోసం కార్యక్రమంలో వచ్చే అర్జీలను సమయానికి పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లో రిపీట్ కాకుండా తగు సమయంలోపు పరిష్కరించాలన్నారు. అలాగే ఆర్‌టిఐ అప్లికేషన్‌లకు జాగ్రత్తగా వివరాలు తెలియచేయాలన్నారు. కోర్టు కేసులకు త్వరితగతిన స్టేట్‌మెంట్‌లను సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ ఉద్యోగులను ఆయన ఆదేశించారు. నగరంలో పలు నివాస ప్రాంతాల్లో ఆవులు ఎక్కువగా సంచరిస్తున్నాయని దీని వల్ల నగరంలో ట్రాఫిక్ సమస్య ప్రమాదాలు జరుగుతున్నాయని కావునా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆవులు పెంపకం దారులు ఈ నెల 10వతేదీలోపు దూర ప్రాంతాలకు తరలించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మీదేవి, ఏసిపి హరిప్రసాద్, ఎంహెచ్ఇ విష్ణుమూర్తి, రెవెన్యూ అధికారులు సతీష్, సుజాత, అన్ని విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## అనంతలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం
**- వారాహిగా అమ్మవారు సాక్షాత్కారం**



పాతూరులో కన్యకా పరమేశ్వరి వారాహిగా అమ్మవారు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో గురువారం శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో వివిధ కార్య క్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి అమ్మవారి ఆలయంలో అమ్మవార్లు వివిధ రూపాలలో భక్తులకు సాక్షాత్కరించారు. పాతూరులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పాడ్యమి పండుగ రోజు అమ్మవారికి ఉదయం పూజలు అర్చన అభిషేకములు నిర్వహిం చారు. సాయంత్రం వాసవి మాత వారాహి అలంకరించుకొని భక్తులకు సాక్షాత్కరించారు. హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పిన్ని నాగరత్నం, వంకదారు వెంకటకృష్ణ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఒకటో రోడ్డులోని కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శారదా దేవి బ్రహ్మ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. హైందవ సాంప్రదాయం ప్రకారంగా ఆలయంలో బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారు హంస వాహనంపై ఆశీనులై భక్తుకలు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో రమేష్‌బాబు, రామసుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు. శివబాలయోగి మహారాజ్ ఆశ్రమంలో అమ్మవారు భరతమాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అరవిందు దేవరాజు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. తపోవనంలో వెలసిన శ్రీ వేద గాయత్రిదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు గణపతి పూజ గంగపూజ, గోపూజలతో గురువారం అంగరంగ వైభవంగా భక్త జన సందోహం మధ్య ప్రారంభమైంది. ప్రముఖ పండితులు లక్ష్మిపతి శర్మ చండీ పారాయణం ప్రారంభించారు. అమ్మవారు శ్రీ గౌరీ దేవి అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించారు. ఉదయం నూతనంగా నిర్మించిన శ్రీ వేద గాయత్రీ సభా మండపం ప్రముఖ పండితులు పంచాంగం సూర్యనారాయణ శాస్త్రిచే ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్‌వి.ప్రసాద్ ప్రధానకార్యదర్శి రొద్దం అనంత్ కోశాధికారి కెఎన్ జగన్నాథ్ ఉపాధ్యక్షులు శైలేంద్ర, ఎంవిఎస్ ప్రసాద్, కోఆర్డినేటర్ టి.నాగరాజు, జాయింట్ సెక్రెటరీ శ్రీధర్‌రావు, సులలిత, మనోరమ, ప్రసన్నలక్ష్మి, సుమలత తదితరులు పాల్గొన్నారు. హెచ్ఎల్‌జి కాలనీలోని శ్రీఛాముండేశ్వరి ఆలయంలో అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని చూసి భక్తులు తరించారు. మిర్చి కళానిలయం సంధ్యా మూర్తి శిష్య బృందం సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులను ఆకట్టుకున్నాయి. అక్కల్కోట్ మహారాజ్ ఆశ్రమంలో శ్రీ కొల్హాపూర్ మహా లక్ష్మి అమ్మవారు త్రిపుర సుందరిగా అలంకరించుకొని భక్తులకు దర్శన మిచ్చారు. ప్రతిరోజు మీ అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తుందని విజయ్‌కుమార్ తెలిపారు. రెండవ రోడ్డులోని శ్రీజ్ఞాన పీఠంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, నాంది, రుత్విక్వరణం, గోపూజ, అంకురార్పణ, అఖండ దీపారాధన ప్రజ్వలన, ధ్వజప్రతిష్ట, మంటప దేవతా ఆవాహన, అభిషేకంతో మొదలైన గణపతి ఆవరణ అర్చన అమ్మవారికి శ్రీ చక్ర నవావరణ అర్చన, చండీ ఆవరణ అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. మహిళలతో లలిత సహస్రనామ, త్రిశతిలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. శంకర మఠంలో శారదామాత బ్రహ్మీ అలంకారంలో భక్తుకలు దర్శనమిచ్చారు.



అక్కల్కోట్ మహారాజ్ ఆశ్రమంలో శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి త్రిపుర సుందరిగా దర్శనమిస్తున్న అమ్మవారు

## హరిత జిల్లా సాధనకు సిఎన్‌జితో ముందడుగు
**-శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్**

**-పుట్టపర్తిలో గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం**



మాట్లాడుతున్న ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 03, ప్రభాతవార్త

పుట్టపర్తిలో ప్రత్యేకంగా సిఎన్‌జితో పాటు డిసియు స్టేషన్‌ను ప్రారంభించడం ద్వాఆర శ్రీసత్యసాయి జిల్లాను హరిత జిల్లాగా మార్చే ప్రక్రియకు మొదటి అడుగు పడిందని శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, జిల్లా ఎస్‌పి వి.రత్నలు పేర్కొన్నారు. గురువారం

మిగతా 4లో...

## సకాలంలో అసైన్‌ల్యాండ్ ప్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలి
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గురువారం ప్రీహోల్డ్ చేయబడిన, రిజిస్టర్ చేయబడిన భూములపై సమగ్ర విరణ్మాతక విచారణ, రెవెన్యూ శాఖ-22-ఎ నుండి ప్రీహోల్డ్/తొలగించబడిన భూముల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ, ప్రజా సమస్యల పరిష్కారవేదిక తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓ, తహాశీల్దార్, డివిజనల్ సర్వేయర్లు, జిల్లా రిజిస్టర్, ఎలక్షన్ సెల్ సిబ్బంది, ల్యాండ్ సెక్షన్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23,399.10 ఎకరాల భూమికి సంబంధించి అక్టోబర్ 5వతేదీలోపు అసైన్ ల్యాండ్స్ ప్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి సంబంధించిన రిపోర్టులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రీ హోల్డ్ అయి ల్యాండ్ రిజిస్ట్రేషన్ జరిగిన 178.73 ఎకరాల భూమికి సంబంధించి పునఃపరిశీలన ప్రక్రియ ఇప్పటి వరకు పూర్తయిందని తెలిపారు. ఇబ్బందులు వుంటే తెలియచేయాలన్నారు. కుందుర్పి, పామిడి మండలాలుఈ ప్రక్రియలో చాలా వెనుకబడి వున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి కలెక్టరేట్, ప్రతి ఆర్డీఓ కార్యాలయం తహాశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ప్రజలకు అవసరమైన 100 ముఖ్యమైన సేవలకు సంబంధించిన బోర్డులను ప్రదర్శించాలన్నారు. బదిలీలకు సంబంధించి వ్యక్తిగత, గ్రీవెన్స్, అనారోగ్య కారణాలు సంబంధించి వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి జెన్యూన్‌గా వున్న వాటిని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు బదిలీలు చేయడం జరిగిందన్నారు. కావునా బదిలీ చేసిన ప్రదేశాల్లో వెంటనే జాయిన్ కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జె.సి ప్రభాకర్‌రెడ్డికి అడుగడుగునా ఘనస్వాగతం

**- బ్రహ్మరథం పట్టిన అభిమానులు**

**- బాటసుంకులమ్మ ఆలయంలో జె.సి ప్రత్యేక పూజలు**

**- దాదాపు 500 వాహనాలతో భారీ కాన్వాయ్**

**- హోరెత్తిన డప్పులు, డిజెల మోతలు**

**- తాడిపత్రి పట్టణం పసుపుమయం**

**- జె.సి నివాసం వద్ద అభిమానులకు ప్రత్యేక విందు**







మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి దాదాపు రెండు నెలల విరామం తరువాత గురువారం జిల్లాలోకి అడుగుపెట్టడంతో అభిమా నులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా సరిహద్దులోని గుత్తి సమీపంలో వున్న బాటసుంకులమ్మ ఆలయంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్య కారణాలతో రెండు నెలలు హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుని తిరిగి తాడిపత్రికి వస్తున్న విషయం తెలుసుకున్న టిడిపి నేతలు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు జె.సిని కలిసేందుకు ఎగబడ్డారు. బాటసుంకులమ్మ ఆలయం వద్ద నుండి తాడిపత్రి వరకు దాదాపు 500 వాహనాలతో భారీ కాన్వాయ్‌తో ఆయన తాడిపత్రికి చేరుకున్నారు. రాయలచెరువు, పెద్దవడుగూరు. యాడికి మండలం నాయకులు దారి పొడవునా పూలవర్షం కురిపించారు. వేములపాడు, ఇగుడూరు, చుక్కలూరు, తదితర గ్రామాల వద్ద ఆ ప్రాంత టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా కాలుస్తూ జె.సి ప్రభాకర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. తాడిపత్రిలోకి కాన్వాయ్ ప్రవేశించగా టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు హారతులు పడుతూ గజమాలతో స్వాగతం పలికారు. జె.సి రాకతో పట్టణమంతా పసుపుమయంగా మారిం ది. ఎటు చూసినా బ్యానర్లతో నిండిపోయింది. యువత డిజె సౌండ్‌కు స్టెప్పులు వేస్తూ ఉత్సాహంగా జె.సికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నేతలు ఎస్‌వి రవీంద్రారెడ్డి, చవ్వా గోపాల్‌రెడ్డి, కొండూరు కేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్, పారిశ్రామికవేత్త చక్రధరి కంబగిరిరాముడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి కమలమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, యాడికి, తాడిపత్రి మండలాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తాడిపత్రి పట్టణంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసం సమీపంలో అభిమానులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తమ్ముళ్ల ఇసుక దందా

**డి.హీరేహాళ్, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**



ట్రాక్టర్లతో తరలిస్తున్న ఇసుక....

తెలుగు తమ్ముళ్లు ఎలాంటి అనుమతులు లేకుండా వంకలు, వాగుల్లో ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. డి.హీరేహాళ్ మండల పరిధిలోని కొందరు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఇసుక దందాలు కొనసాగిస్తూ యధేచ్చగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల పరిధిలోనే కాకుండా కర్ణాటకలోని బళ్లారి తదితర ప్రాంతాలకు కూడా తరలిస్తూ జేబులు నింపుకుంటూ పప్పుంగడుపుకొంటున్నారు. తెలుగు తమ్ముళ్లు యధ్దేచ్చగా ఇసుక తరలిస్తున్నప్పటికి అటు పోలీసు అధికారులు, ఇటు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమౌతున్నారని మండల పరిధిలోని ప్రజలు సర్వత్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. డి.హీరేహాళ్ మండల పరిధిలోని హొసగుడ్డం, నాగలాపురం, సోమలాపురం, తిమ్మలాపురం, మల్లికేతి తదితర ప్రాంతాల్లోని చిన్న హగరి, వంకలు, వాగుల నుండి ట్రాక్టర్ల ద్వారా యద్దేచ్ఛగా ఇసుక తరలిస్తున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు. అందుకు నిదర్శనంగా డి.హీరేహాళ్ మండలకేంద్రానికి చెందిన కొందరు తెలుగుదేశం మద్దతు దారులు, నాయకుల అండదండలతో ఆయాశాఖల అధికారులను భేఖాతరు చేస్తూ గురువారం యద్దేచ్చగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకున్నారు. దీనిపై వార్త నిఘా నిర్వహిస్తూ మరికొన్ని వార్తలను ప్రజలకు అందిస్తూ ప్రచరించడం జరుగుతుంది.

## మున్సిపల్ ఏఈగా బి.నరసింహులు

**రాయదుర్గం, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**

పట్టణంలో మున్సిపల్ పురపాలక సఘంలో మున్సిపాలిటి అసిస్టెంట్ ఇంజనీర్‌గా బి.నరసింహులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూలు జిల్లా గూడూరు మున్సిపాలిటి నుండి బదిలీపై రాయదుర్గం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఏఈగా నరసింహులు బాధ్యతలు చేపట్టడంతో పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహాలక్ష్మమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**డి.హీరేహాళ్, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**



శర్నవరాత్రులను పురస్కరించుకొని మహాలక్ష్మి అమ్మవారి నిత్య అన్నదాన ఆశ్రమ ఆలయంలో ప్రధాన అర్చకులు రఘుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డి.హీరేహాళ్ మండలంలోని ఓబులాపురం సమీపంలో వెలసిన మహాలక్ష్మి ఆలయంలో శర్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని నవరాత్రుల చివరి వరకు వేకువ జామునే అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించ నున్నట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. వేకువజామునే అమ్మవారిని శుద్ధ జలంతో శుభ్రపరిచి ప్రత్యేక పట్టు వస్త్రాలతో అలంకరించి పుష్పాభిషేకం, కుంకుమార్చన, పలు రకాల అభిషేకాలు నిర్వహించి మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టినట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. నవరాత్రుల ప్రతి రోజు సాయంకాలం ప్రదోషకాల పూజలు, భక్తులతో అమ్మవారి పారాయణం చేయించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం దాతలు అమ్మవారి నిత్యాన్నధాన ఆశ్రమంలో బియ్యం, కందిపప్పు లాంటి ధాన్యం సమకూర్చాలని ప్రధాన అర్చకులు కోరారు. దాతల సహాయార్థంతో ఎంతో మంది భక్తులకు అన్న సంతర్పణ చేయడంతో వారి ఆకలి బాధలను తీర్చాలని ప్రధాన అర్చకులు సూచించారు.

## పరిశుభ్రత పాటిద్దాం.. రోగాలు రాకుండా కాపాడుకుందాం



ఆరోగ్య సూచనలు అందిస్తున్న డాక్టర్ రమేష్, కేంచే లక్ష్మీనారాయణ.

**రాయదుర్గం, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**

పరిశుభ్రత పాటిద్దాం రోగాలు రాకుండా కాపాడు కుందామని, వ్యక్తిగ త పరిసరాల పరిశు భ్రత పాటించడం ద్వారా అంటూ వ్యాధులను దూరం చేసుకోవచ్చని వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని చౌడమ్మ కాలనీ కమ్యూనిటి హాల్లో ప్రజలకు అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 90%అంటు వ్యాధులను ఈగలను, దోమలను నిర్మించడం ద్వారా వ్యక్తి గత మరియు పరిసరాల పరిశుభ్రత ద్వారా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. దోమలు, ఈగలు లేని ఇల్లు ఆరోగ్యపు హరివిల్లుని ఆయన అభివర్ణించారు. బహిరంగ మలవిసర్జన నిషేధించడం ద్వారా మంచినీరు మరగకాచి తాగడంద్వారా ఆరోగ్యకుటుంబం సాధ్యమన్నారు. ఆరోగ్య విద్యని పుణులు కేంచే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాలికలకు విద్య అవకాశం కల్పించాలని, బాల్య వివాహాలు నేరమని లింగ నిర్ధారణ చట్ట విరుద్దమని చెప్పారు. ఆడ, మగ పిల్లలను సమానంగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శాంతకుమారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కెజిబివి, ఎంటిఎస్,ఎఆర్‌సి సిబ్బంది జీతాలను వెంటనే చెల్లించాలి

**శెట్టూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ నేతలు

మండలంలోని కెజిబివి, మినిమం టైం స్కేల్‌ఉపాధ్యాయులు, ఎమ్మార్సి సిబ్బందికి వేతనాలు లేక దాదాపు రెండు నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే వారి జీతభత్యాలను, పెండింగ్ బకాయిలను చెల్లించాలని ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణ, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరన్న, ఆడిట్ కమిటీ సభ్యులు రవి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు విజయ్‌కుమార్, మురళీలు, సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, భషీర్, ఓబులేష్, శివప్ప, శ్రీనివాసులు, వీరభద్ర, నగేష్, మల్లికార్జున, సిద్దార్థ, షాషావలి, చంద్రశేఖర్, ఉమామహేష్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు దసరా సెలవులు

**కొత్తచెరువు అక్టోబర్ 03 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లాలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు అక్టోబర్ 3 తేదీ నుండి అక్టోబర్ 13 వరకు దసరా సెలవు రోజులుగా ప్రకటించడం జరిగిందని డిఈఓ యు మీనాక్షీ తెలిపారు.అక్టోబర్ 14న పాఠశాలలు పున:ప్రారంభ మవుతాయి ప్రభుత్వ నిబంధన మేరకు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో పిల్లలకు ఎలాంటి ప్రత్యేక తరగతులు నిర్వహిచకూడదని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగించిన పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.సెలవు దినాలలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి ప్రత్యేకత నిర్వహించే పాఠశాల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.

# కేటిఎస్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన ఆర్జెడి

**రాయదుర్గం రూరల్, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జెడి

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ నాగలింగా రెడ్డి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మమేకమై వారి విద్య కొనసాగుతున్న తీరు గురించి వాకబు చేశారు. తరగతి గదుల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ ఛాంబర్ నందు ప్రిన్సిపల్ మరియు సిబ్బందితో సమావేశమై అనేక విషయాలు గురించి చర్చించారు. విద్యార్థుల హాజరు పెంచాలని, బోధనా అభ్యసన ప్రక్రియ నమోదు(టిఎల్‌పి) డిజి లాకర్ ఏబిసి, జాబ్ పోర్టల్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్, మొదలైన వాటి నమోదు గురించి చర్చించారు. కమిషనర్ ప్రవేశపెట్టిన పిఐఏ పద్ధతిని గురించి మాట్లాడుతూ విద్యార్థుల అంతర్గత పరీక్షల మార్కుల నమోదు తీరుని పరిశీలించారు. మార్కులు వేసే విషయపరంగా, పరీక్షలు నిర్వహించే విషయపరంగా విద్యార్థులకు ఎలాంటి అన్యాయము జరగకూడదని సూచనలు చేశారు. బోధన సిబ్బంది ఎప్పటికప్పుడు అవసరమైన రికార్డులను ఆప్డేటెడ్‌గా ఉంచుకోవాలని సూచించారు. న్యాక్ సందర్శనకు వెళ్లే ప్రక్రియ ఏ దశలో ఉన్నది అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు మంచి గ్రేడ్ రావడానికి అవసరమైన శ్రమ చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యే అవార్డు అందుకున్న సందర్భంగా అన్నదానం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యాలు

లండన్‌లో మహాత్మాగాంధీ లీడర్ షిప్ అవార్డు అందుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో రామ్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు కళ్యాణదుర్గం మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్‌బాబు పట్టణ అధ్యక్షులు డి.సర్మాష్‌వలి, టిడిపి నాయకులు సూర్య చేతుల మీదుగా కార్యక్రమం నిర్వమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామకృష్ణతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కౌన్సిలర్ అచ్చువల్లి తిప్పేస్వామి, షాది మహల్ ప్రెసిడెంట్ ఆకుల రహిమాన్, వెలు లోకేష్, బ్రిజేష్, ఐటిడిపి వెంకటేష్, ప్రకాష్, లోరవెంకీ, నరసింహరాజు, చాంద్, బీటెక్ రాఘవేంద్ర, ఎసి సందీష్ పాల్గొన్నారు. కళ్యాణదుర్గం పేరును అంతర్జాతీయ స్థాయిలో తీసుకుని వెళ్లి మహాత్మ గాంధీ లీడర్షిప్ అవార్డు గ్రహీత కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి కళ్యాణదుర్గం నియోజకవర్గం తరపున శుభాకాంక్షలు.

## శ్రీ భూ వెంకటేశ్వరస్వామి, శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో దసరా ఉత్సవాలు ప్రారంభం....

**కణేకల్లు, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**



ప్రత్యేక అలంకరణలో ఉన్న కన్యకా పరమేశ్వరీ అమ్మవారు

దసరా నవరాత్రుల సంబరాల్లో భాగంగా మండల వ్యాప్తంగా పలు దేవాలయాలలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. గురువారం కణేకల్లు పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో గురువారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామిక తొమ్మిది రోజుల పాటు ఒక్కొక్క వేషదారణలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే అమ్మవారి కూడా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు భాగంగా మొదటి రోజున అలంకారంగా శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి గాను, రెండవ రోజున లక్ష్మీదేవి గాను, మూడోరోజు శ్రీ వెంకటేశ్వమి గాను, నాలుగు రోజున శ్రీకృష్ణుని అవతారం గాను, ఐదవ రోజున గాయిత్రిదేవి గాను, ఆరవ రోజున అష్టలక్ష్మి దేవి గాను, ఏడోరోజున సరస్వతిదేవిగాను, ఎనిమిదో రోజున శ్రీకుష్ణుని అవతారం గాను, తొమ్మిదవ రోజు దుర్గాదేవి అలంకారంగాను, మరియు చివరి రోజున వాసవి మాతగాను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ తొమ్మిది రోజులు దసరా నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తారు. సాయంత్రం పూట ఆలయంలో భక్తులతో అమ్మవారి సోత్రములు, గానామృతము జరుగుతాయని ఆలయ అర్చకులు వేణుస్వామి, మురళిస్వామి తెలిపారు. నవరాత్రులలో బాగంగా ఒమదటి రోజు ఆయన గురువారం రోజు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మరియు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

## పప్పు శెనగ విత్తనం కోసం రైతుల పేర్లు నమోదు చేసుకోండి... ఏఓ శ్రావణకుమార్

**కణేకల్లు, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**



రైతులతో మాట్లాడుతున్న ఏఓ శ్రావణ్‌కుమార్

మండల వ్యాప్తంగా ఉన్న నల్లరేగడి భూముల రైతులు ప్రభుత్వం సబ్సీడితో అందిస్తున్న పప్పుశెనగ విత్తనం కోసం రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ రైతులకు పిలుపునిచ్చారు. అలాగే గురువారం కణేకల్లు, బెణకల్లు, గేనిగేర గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు పొలాలను పరిశీలించి పంటకు సోకిన తెగులు దాని నివారణకు రైతులకు వివరించారు. ప్రభుత్వం పథకాల పట్ల మరియు పురుగుమందుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో పప్పు శెనగ కోసం నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రైతులు తమ వేలిముద్రలు వేసి పప్పు శెనగ విత్తనం కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఒక ఎకరా గల రైతుకు 20కేజీల బ్యాగులు రెండు అందిస్తున్నామన్నారు. రెండు ఎకరాల గల రైతులకు నాలుగు బ్యాగులు, ఐదు ఎకరాల భూమి పైన ఉన్న రైతులకు పది బ్యాగులు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం పప్పుశెనగ ధర రూ.9,400 ఉండగా 25శాతం సబ్సీడి రూ.2,350 పోగా రూ.7,050 రైతులు చెల్లించాలన్నారు. గురువారం నుండి అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాలలో నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. 583మంది రైతులు 991.6క్వింటాళ్లు పప్పుశెనగ విత్తనం కోసం నమోదు చేసుకున్నారని తెలిపారు.

# భువనేశ్వరి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

**హిందూపురం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవార్లు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గురువారం పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు భువనేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా పట్టణంలోని జలదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు పసుపుకుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కొల్హాపుర మహాలక్ష్మి అమ్మవారు శైలపుత్రి అలంకరణలో కొలువు తీరారు. బోయకొండ గంగమ్మ ఆలయంలో అర్థనారీశ్వర అలంకరణలో అమ్మవారు కొలువుదీరారు. పెద్దఎత్తున భక్తులు ఆయా ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తులు

**హిందూపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



టెండర్ బాక్స్ చూపుతున్న సిఐ

ఈ నెల 1 నుండి 9వతేదీ సాయంత్రం 5 గంటల వరకు హిందూపురం ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలోని చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం, పరిగి మండలాలకు సంబంధించి 11 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ లక్ష్మిదుర్గయ్య తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం హిందూపురం అర్బన్, రూరల్ చిలమత్తూరు, పరిగి మద్యం దుకాణాలకు 65 వేల రూపాయలు, లేపాక్షి మద్యం దుకాణానికి 55 వేలు ప్రభుత్వం డిపాజిట్ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 9వతేదీ దరఖాస్తులకు చివరి తేదీ అని 10వతేదీ దరఖాస్తుల పరిశీలన 11న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పుట్టపర్తిలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయించడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## లేపాక్షి ఆలయంలో బాలాత్రిపురసుందరిదేవి అలంకారంలో దుర్గాదేవి



**లేపాక్షి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా వీరభద్రస్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మొదటి రోజు దుర్గాదేవి బాలాత్రిపురసుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి వీరభద్రస్వామికి ప్రత్యేక పూలతో అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఫలాలు, బకాయిలు త్వరగా అందించండి - జిల్లా ఎస్‌పి వి.రత్న



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

పదవీ విరమణ పొందిన, చనిపోయిన వారికి రావాల్సిన ఫలాలు (బెన్ఫిట్స్), బకాయిలను త్వరితగతి న అందేలా చూడాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు డిపిఓ సిబ్బంది, అసోసియేషన్ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. పదవీవిరమణ పొందిన వారికి, మృతి చెందిన వారికి ఏఏ ఫలాలు, బకాయిలు రావాలి? ఎన్ని పరిష్కరించాల్సి ఉన్నాయి? వాటితో పాటు ఏఏ సమస్యలు ఉన్నాయన్న విషయాలను సిబ్బందితో ఆరా తీశారు. అదే విధంగా అసోసియేషన్ సభ్యుల ద్వారా పోలీస్ వేల్ఫేర్ ఫండ్, సంక్షేమం గురించి చర్చించారు. అందరూ సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఓ సుజాత, సూపరింటెండెంట్‌లు సరస్వతి, మల్లికార్జున, సిసిలు రాఘవేంద్ర, ఆనంద్, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, ఏఆర్‌ఎస్‌ఐ షౌకత్ అలీ, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన గృహ నిర్మాణ అధికారి

**బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



గోపిచంద్‌నాయక్

బెలుగుప్ప మండల కేంద్రంలో నూతన గృహ నిర్మాణ అధికారి గోపిచంద్‌నాయక్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇతను విడపనకల్లు మండలం నుంచి బెలుగుప్పకు బదిలీ అయ్యానని తెలియజేస్తూ మండలంలో ఉన్న నిలిచిపోయిన గృహ నిర్మాణాలను వెంటనే గృహాలను నిర్మిస్తానని తెలియజేశారు.

## బదిలీ అయిన ఉద్యోగస్తులకు ఘనంగా సన్మానం

**బెలుగుప్ప, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండలకేంద్రం లోని మండల పరిషత కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి పంచాయితీరాజ్ ఇంజినీర్ రామచంద్ర, జీఎస్ రామచంద్ర, కె.సుధాకర్‌కు గ్రామ సచివాలయ ఉద్యోగస్తులందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగస్తునికి బదిలీ అనేది సర్వసాధారణమని, ఇదే విధంగా మేము సైతం బదిలీలు అయ్యామని వారికి తెలియజేస్తూ.. వచ్చిన ఉద్యోగులందరికీ గ్రామాల్లో కూడా విధులను సక్రమంగా నిర్వహించాలని వారికి తె లిపారు. అందులో భాగంగా జీఎస్.రామచంద్రకు కె.సుధాకర్‌కు సచివాలయ ఉద్యోగస్తులు, తెలుగుదేశం మండల నాయకులు కలిసి పూలహారాలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మల్లికార్జున, మండల కన్వీనర్ ప్రసాద్,రాధాకృష్ణ మాజీ వైస్ ఎంపిపి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

# కన్న తల్లిపై దాడి చేసిన తనయుడు

**- ఉరవకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లి**

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



కొడుకు చేతిలో గాయపడి చికిత్స పొందుతున్న ఎం.నాగవేణి

ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం కరకముక్కల గ్రామంలో నాగవేణి అనే వితంతు మహిళపై కన్న కొడుకైన కళ్యాణ చక్రవర్తి దాడిచేసి గాయపర్చాడు. తీవ్రంగా గాయపడిన తల్లి నాగవేణి ప్రస్తుతం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...గ్రామంలో తమకు 22 ఎకరాల భూమి ఉందని తన భర్త ఈశ్వరయ్య గత 11 సంవత్సరాల క్రితం మృతి చెందారన్నారు. తనకు సంగీత, కళ్యాణచక్రవర్తి ఇద్దరు సంతానమని ఇద్దరూ వివాహితులన్నారు. అయితే కళ్యాణ చక్రవర్తి దురలవాట్లకు బానిసై గుట్టుచప్పుడు కాకుండా మొత్తం భూమిని తన పేరుపై పాసు పుస్తకాలు చేయించుకున్నాడన్నారు. ఆస్థి మొత్తం తన పేరుపై చేయించుకోవడంతోపాటు చీటికి మాటికి తనపై దాడులు చేస్తున్నాడని నాగవేణి ఆవేదన వ్యక్తం చేసింది. ఈక్రమంలో మధ్యాన్నం ఇంట్లోకి వెళుతుండగా కళ్యాణచక్రవర్తి దాడిచేసి తన కుడి చేతిని కిటికీ దూర్చి విరిచేందుకు మెండటంతో తీవ్ర గాయాలయ్యాయన్నారు. దీంతో స్థానికులు కొందరు గమనించి తనను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. కొడుకువల్ల తనకు ప్రాణ హాని ఉందని తనకు రక్షణ కల్పించాలని కోరుతూ బాధితురాలు పోలీసులకు రాత మూలకంగా పిర్యాదు చేశారు.

## వైభవంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



ఆదిలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన ఉద్భవలక్ష్మి అమ్మవారు | బాల త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ పాడ్యమి గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. 12వ తేదీ వరకు జరుగనున్న ఉత్సవాల్లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఉదయం మొదలు రాత్రి వరకు అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు, హోమాలు కొనసాగాయి. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని దుర్గాభవాని అమ్మవారు, ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు, ఈశ్వరమ్మ అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమివ్వగా, మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెలసిన భగళాముఖి అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో అమ్మవారి 9 అవతారాలకు గల విశిష్టతను తెలియజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం కనిపించింది.

## మన పంచాయతీ అభివృద్ధి మన చేతుల్లోనే



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ మీనుగ లలిత

**ఉరవకొండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మన పంచాయతీ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అన్నారు. పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో ఆవరణంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీలో రోడ్డు, డ్రైనేజీలు ఇతరత్రా మౌళిక వసతుల కల్పనపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయని నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పని అడిగినవారందరికీ 100 రోజుల పని కల్పించడం జరుగుతుందని వివరించారు. పరిసరాలను ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకొంటూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని అప్పుడే స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజమ్మ, ఉపాధిహామీ అధికారి వంద్రప్ప, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసుదేవుడు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దారుగా లక్ష్మి నరసింహులు బాధ్యతల స్వీకరణ

**కంబదూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

కంబదూరు మండల నూతన డిప్యూటీ తహశీల్దార్‌గా లక్ష్మినరసింహులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డిప్యూటీ తహశీల్దారుగా పని చేసిన నారాయణస్వామి బదిలీపై గుంతకల్లుకు వెళ్లగా, ఆయన స్థానంలో రాప్తాడు డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేస్తున్న లక్ష్మి నరసింహులు కంబదూరులో బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా మహబూబ్‌నగర్ జిల్లా భక్తుల మహానగర సంకీర్తన

**పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 03 ప్రభాతవార్త**



మహానగర సంకీర్తనను ప్రారంభిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్



వందలాది హాజరైన మహబూబ్‌నగర్ జిల్లా సాయిభక్తులు

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతినిలయంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సాయిభక్తులు తమ రెండు రోజుల పర్తి యాత్రలో భాగంగా అద్భుతమైన నృత్య రూపకాన్ని ప్రదర్శించడంతో పాటు పుట్టపర్తి వీధులలో మహానగర సంకీర్తన నిర్వహించారు.వారు తొలుత ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వత్ సభామండపంలో భగవాన్ బాబా యవ్వనంలోని నిజ జీవత సంఘటనను చిత్రీకరించే హత్తుకునే విధంగా ప్రదర్శించారు.ఈ ప్రదర్శన శక్తి వంతమైన ప్రదర్శనతో ముగిసింది.అనంతరం వందలాది భక్తులు పుట్టపర్తి పుర వీధులలో నగరసంకీర్తన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు బతుకన్న నృత్యాలు,డప్పు వాయిద్యాలు,సన్నాయి నాదాలతో యువకుల కేరింతల మధ్య వైభవంగా జరిగింది.

05ATP03_05ATP03.qxd 03-10-2024 PM 10:11 Page 1



## రాష్ట్రస్థాయి పోటీలకు తాడిపత్రి విద్యార్థులు



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రం అశోక్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 1వతేదీన జరిగిన అండర్-14,17,19 స్కూల్ గేమ్స్ పోటీల్లో తాడిపత్రికి చెందిన పది మంది విద్యార్థులు ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సాయిబాబా తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 6,7,8 తేదీల్లో చిత్తూరు జిల్లా తిరుపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సుగుణమ్మ హాజరయ్యారు.

## గుండెపోటుతో వైస్‌ఎంపిపి-2 మృతి

**యల్లనూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న ఎంపిపి గంగాదేవి

మండలంలోని నీర్జాంపల్లి గ్రామానికి చెందిన వైస్‌ఎంపిపి-2 వెంకటరంగయ్య బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి గంగాదేవి భర్త ఉపేంద్ర రంగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకట రంగయ్య గతంలో మాజీ సర్పంచుగా, స్టోర్ డీలర్‌గా పనిచేశారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**పుట్లూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న కౌలు సంఘం నాయకులు

కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు గురువారం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజినేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్.గోపాల్‌యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం కింద ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని కానీ ఇంత వరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా రైతులకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందచేయాలన్నారు. రైతులు పప్పుశనగ 60 శాతం సబ్సిడీతో అందచేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నకుళ్లాయప్ప, మండల నాయకులు నాగమునేంద్ర, ఓబుల్‌రెడ్డి, అంకిరెడ్డి, వీరయ్య, నాగపుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంలో వాసవిమాత



**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిశాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంఠ ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం నిచ్చెనమెట్ల స్వాతి రాఘవేంద్రల ఆధ్వర్యంలో పిల్లలు పిడుగులు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ముదిగుబ్బ ఎంపిడిఒగా విజయ్‌కుమార్

**ముదిగుబ్బ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



ముదిగుబ్బ మండల నూతన ఎంపిడిఒగా విజయ్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన గార్లదిన్నెలో పనిచేస్తూ బదిలీపై ముదిగుబ్బ మండలానికి వచ్చారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముదిగుబ్బ మండలంలో అన్ని అభివృద్ధి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. స్థానికుల సహకారంతో గ్రామాల్లోని మౌళిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యాలయం సిబ్బంది అన్ని విధాలుగా సహకరించాలని ఆయన కోరారు. మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అన్ని గ్రామాలను సందర్శించి గ్రామాల్లో నెలకొన్న మౌళిక సమస్యలపై చర్చించి సమస్యను అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. ఉపాధి హామి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఉపాధి హామి కింద ప్రతి ఒక్కరికి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటామయని ఆయన తెలియచేశారు.

## డిసెంబర్‌లోగా లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ జరగాలి

**- బళ్లారి జిల్లా అధికారులతో మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్ గడువు**

**బళ్లారి, అక్టోబర్03, ప్రభాతవార్త**

నగరంలోని ముండ్రగి వద్ద ఇళ్లు లేని నిరుపేద ప్రజలకు మహాత్మాగాంధీ టౌన్‌షిప్ యోజన కింద నిర్మించిన 820 ఇళ్లను లబ్ధిదారులకు డిసెంబర్‌లోగా పంపిణీ చేయాలని రాష్ట్ర గృహవసతిశాఖ మంత్రి, జిల్లా మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్ అధికారులు, ఇళ్ల నిర్మాణ సంస్థ ప్రతినిధులకు గడువు ఇచ్చినట్లు స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తెలిపారు. గురువారంనాడు పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన బెంగళూరులోని వికాస సౌధలో మంత్రి కార్యాలయంలో గురువారం జరిగిన సభలో జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, మహనగరపాలికె కమిషనర్ ఖలీల్‌సాబ్ తదితర అధిఆరులు పాల్గొన్నారు. మిగిలిన ఇళ్ల బ్లాక్‌ల అపార్ట్‌మెంట్ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు సంవత్సరంలోగా పూర్తిగా నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని మంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్యే భరత్‌రెడ్డి తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- నూతన ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ**



కదిరి ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన వెంకట సన్యాసి శర్మ

**కదిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

కదిరి రెవెన్యూ డివిజన్‌లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆర్డిఓ వెంకట సన్యాసి శర్మ పేర్కొన్నారు. కదిరి ఆర్డిఓగా గురువారం వెంకట సన్యాసి శర్మ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఆర్డిఓగా పని చేస్తున్న వంశీ కృష్ణ, కావలికి బదిలీ కాగా ఆయన స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ట్రైబుల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ కదిరిఆర్డిఓగా బదిలీపై వచ్చారు. నూతన ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టిన వెంకట సన్యాసి శర్మకు స్థానిక తహాశీల్దారు మురళీకృష్ణ, ఇతర రెవెన్యూ ఉద్యోగులు పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పొలం బడి పిలుస్తుంది కార్యక్రమం



పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ బారతి

**నల్లచెరువు, అక్టోబర్ 03 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి ఏఓ భారతి ఆధ్వర్యంలో చెవిటివారిపల్లి, మద్దిమడుగు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి భారతి మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పిస్తూ విత్తన శుద్ధి ప్రాముఖ్యత వాడవలసిన మందులు వేరుశెనగ విత్తనలలో ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. తక్కువ నీటిలో సాగుచేసి అంతరపంటలు కొర్రలు, ఆముదములు, ఉలవలు వంటి పంటలు సాగు చేసుకోవాలని, ప్రతి రైతు పకృతి వ్యవసాయానికి కాషాయం వినియోగం గురించి తెలియజేశారు. అదే విధంగా ఉద్యాన అధికారి మాట్లాడుతూ పండ్లు, పూల తోటలలో పెంపకం గురించి ఉద్యాన శాఖలో ఉన్న పథకాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ములకలపల్లి సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, హెచ్‌ఓ లావణ్య, ఏపిఓ మంజుల, విఏఏ ప్రశాంత్, ప్రతివల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన గ్రామ పంచాయితీ సెక్రెటరీ వసుంధరకు సన్మాన వేడుకలు



పంచాయితీ సెక్రటరీ వసుంధరకు సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ

**నల్లచెరువు, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ సెక్రెటరి వసుంధర నల్లచెరువు మండల నుండి గాండ్లపెంట మండలంకు బదిలీ కావడంతో సచివాలయం 1నందు ఎంపిడిఓ శకుంతల గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛ భారత్ కార్మికులు కలిసి గురువారం దృశ్యాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్ పంచరత్నమ్మ మాట్లాడుతూ మండలంలోని గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తన ఉద్యోగరిత్యాలో ఎనలేని సేవలో అందించి మంచి పేరు పొందిన పంచాయితీ సెక్రెటరీ వసుంధర మేడం ఈ రోజు మన మండలం నుండి గాండ్లపెంట మండలానికి బదిలీ కావడంతో మాకందరికి బాధాకరమని తెలిపారు. ఆమె ఎక్కడున్నను మంచి పేరు తెచ్చుకునీ ప్రభుత్వం తమ ఉద్యోగరీత్యలో గుర్తించి మంచి పదవులు సాధించాలని తెలిపారు.

## డెంగ్యూ జ్వరంతో బాలుడు మృతి

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



రేవంత్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని చుక్కలూరు గ్రామంలో లక్ష్మినారాయణ, సౌజన్య దంపతుల కుమారుడైన రేవంత్‌కుమార్ (2) గురువారం తెల్లవారుజామున డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. డెంగ్యూ జ్వరం బారిన పడిన చిన్నారికి అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించినట్లు బాలుని తల్లిదండ్రులు తెలిపారు. అయితే గురువారం తెల్లవారుజామున జ్వరం తీవ్రమై పరిస్థితి విషమించి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగారు. గ్రామంలో చిన్నపిల్లలపై డెంగ్యూ ప్రభావం అధికంగా వుండడంతో గ్రామస్తులు భయపడుతున్నారు.

## పప్పుశనగ పంపిణీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పుట్లూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండలంలని నల్లరేగడి భూములు వున్న రైతులు పప్పుశనగ విత్తనాల కోసం శుక్రవారం నుండి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండలానికి 3400 క్వింటాళ్ల పప్పుశనగ విత్తనం కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఒక బ్యాగు మొత్తం ధర 1880 రూపాయలు కాగా రాయితీ ధర 470 రూపాయలను పోగా రైతు 1410 రూపాయలు చెల్లించాల్సి వుంటుందన్నారు. క్వింటా అయితే 9400 రూపాయలు కాగా సబ్సిడీ 2350 రూపాయలు పోగా రైతు 7050 రూపాయలను చెల్లించాల్సి వుంటుందని ఏఓ తెలియచేశారు.

## పప్పుశనగ పంపిణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**యల్లనూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



మండల వ్యవసాధికారి రామకృష్ణుడు

పప్పుశనగ పంపిణీకి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం నుండి ఆర్‌బికే కేంద్రాల్లో ప్రారంభమవుతుందని మండల వ్యవసాయాధిఆరి రామకృష్ణుడు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యల్లనూరు, పాతపల్లి, వెన్నపూసపల్లి గ్రామాల్లో మాత్రమే పప్పుశనగ వున్నందువల్ల ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు తమ ఆర్‌బికే కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పప్పుశనగ బస్తా పూర్తి ధర 9400 రూపాయలు కాగా సబ్సిడీ 2350 రూపాయలు పోగా రైతులు 7050 రూపాయలను చెల్లించాల్సి వుంటుందన్నారు. ఈ అవకాశాన్ని పప్పుశనగ కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## వరిలో నల్లి తెగులు నివారణపై అవగాహన



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

వరి పంటను ఆశించిన నల్లితో పాటు ఇతర తెగుల్ల నివారణపై జిల్లా వనరుల కేంద్రం ఎడిఏ సనావుల్లా, ఏఓఎస్ అబ్దుల్ అలీ రైతులకు అవగాహన కలిగించారు. మండలంలోని డబురువారిపల్లి, ఆకుతోటపల్లి గ్రామాల్లో మండల వ్యవసాధికారి ఇలియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్ _ంది కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సాగుచేసిన వరి, టమేటా, వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... వరి పంటలో నల్లి తెగులు అధికంగా ఉందన్నారు. నల్లి నివారణకు ఎకరాకు ఓమైట్ 300 మిల్లీ లీటర్లు, మరియు టమేటాలో ఆకుపచ్చ, కాయమచ్చ తెగులు నివారణకు బ్లైటాక్స్ ఎకరాకు 500 గ్రాములు పిచికారి చేయాలన్నారు. రైతే రాజు అన్న నానుడిని నిజం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎనో్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించి లాభసాటిగా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతితో పంటలను సాగుచేసుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమ శాఖ ఎడిఏ గీత, ఏస్ఓ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ వెంకటేష్, వీఏఏలు పవన్‌కుమార్, అంజనేయులు నాయక్‌తో పాటు రైతులు జెరిపిటి అంజినప్ప, చంద్రశేఖర్‌రెడి , ఎద్దుల శివారెడ్డి, ఆనంద్, తారానాథ్, గంగిరెడ్డి, కుమార్ రాయల్, నరసింహులు, వెలుగు సీసిలు చంద్రశేఖర్‌రెడ్డి, హేమభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దసరా నవరాత్రుల ఉత్సవాలు

**- బాల త్రిపుర సుందరి అలంకరణలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు**

**నల్లచెరువు, అక్టోబర్ 03 ప్రభాతవార్త:**





నల్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు వాసవి అమ్మవారికి దసరా ఉత్సవాల సందర్బంగా నవరాత్రులలో మొదటి రోజు బాలాత్రిపుర సుందరి దేవిగా ఆలయ ఆర్యవైశ్య మహిళలు అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో పాల్గొని లలిత సహస్రనామ పారాయణం ఏక హారతి, అఖండ హారతిలు ఇచ్చి భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్దలతో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఉభయ దారులు నాగేళ్ల నాగరాజు, నారాయణమూర్తి, సకల నగేష్, సకల గిరిధర్ బాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**కదిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఎఫ్ నాయకులు

స్థానిక ఆర్టిసి డిపోలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంఇఎఫ్ (మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్) కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్టిసి డిపో కార్యాలయ ఆవరణలో జై భీమ్ అసోషియేషన్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, ఆర్టిసి ఎంప్లాయీస్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నాగేంద్రనాథ్ మాట్లాడుతూ.. స్థానిక డిపోలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అత్యధిక సంఖ్యలో ఉన్నారని, ఎంఈఎఫ్, జై భీమ్ అసోషియేషన్‌లో ముందుండి సమస్యల పరిష్కారానికి కృషజ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి ఆర్‌జి నాయక్, ఎమ్మార్పిఎస్ కదిరి నియోజక వర్గం నాయకులు విశ్వనాథ్, జై భీమ్ అసోషియేషన్ కార్యదర్శి గంగాద్రి, గంగరాజు, జీఎం స్వామి, రమణప్పలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం



విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేస్తున్న ఫారెస్ట్ అధికారి గుర్రప్ప

**కదిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

వన్యప్రాణి వారోత్సవాల సందర్బంగా గురువారం స్థానిక బ్లూమూన్ పాఠశాల విద్యార్థులకు వన్య ప్రాణులు సంరక్షణ అనే అంశంపై ఫారెస్ట్ అధికారులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప చేతులు మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం మీడియాతో ఫారెస్ట్ ఆఫీసర్ గుర్రప్ప మాట్లాడుతూ.. ప్రపంచంలో ప్రతి ప్రాణికి జీవించే హక్కు ఉందని వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్.రామచంద్రనాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామచంద్రారెడ్డి, దామోదర్, బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



వంద రోజులపాలనపై ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న డైమండ్ ఇర్ఫాన్

**కదిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు.. పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజుల్లో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు చాంద్‌బాషా, నాయుడు, దాదాపీర్, సిరాజ్, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, విజయకీర్తి, అశ్వినిలు పాల్గొన్నారు.

## మాజీ సిఎంను కలిసిన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి



మాజీ సిఎంను కలిసిన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన నివాసంలో గురువారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గం రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మాజీ సిఎంను కలిసిన వారిలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వున్నారు.

## జెసిపిఆర్‌కు స్వాగతం పలికేందుకు వెళ్లిన మండల నాయకులు



జె.సికి స్వాగతం పలికేందుకు వెళుతున్న టిడిపి నాయకులు

**పుట్లూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

రెండు నెలల తరువాత హైదరాబాద్ నుండి తాడిపత్రికి వస్తున్న తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు పుట్లూరు మండల తేదేపా నాయకులు గురువారం పెద్దఎత్తున తరలివెళ్లారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న మండల టిడిపి నాయకులు దాదాపు 62 వాహనాల్లో ఆయనకు స్వాగతం పలికేందుకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మండల నాయకులు కులశేఖర్‌రెడ్డి, చెన్నారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామచంద్ర, రవి, రంగయ్య, బ్రహ్మయ్య, సుబ్బారెడ్డి, శివనారాయణరెడ్డి, తదితరులు వున్నారు.

## బాలాత్రిపురసుందరిదేవి అలంకారంలో శ్రీగాయత్రిమాత



**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

పట్టణంలోని సంజీవనగర్ జీరోరోడ్డులో వెలసిన శ్రీవేదమాతగాయత్రిదేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలాత్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని బాలాత్రిపురసుందరిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



శ్రీరాజరాజేశ్వరిదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

**యాడికి, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీకన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఉదయం యాగశాల ప్రవేశము, మహాగణపతిపూజ, గంగపూజ, నవగ్రహ జపములు హోమం, దేవి అభిషేకం, రుద్రాభిషేకం, సుందరకాండ పారాయణము, సహస్ర కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం ప్రదోషపూజ, అంకురార్పణ శతనామ కుంకుమార్చన, అమ్మోలు పల్లకిసేవ, వేద పారాయణము, స్వస్తి పఠనము, విశేష హారతులు, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మొదటి రోజు శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాయలచెరువులోని యల్లమ్మతల్లి ఆలయంలో అమ్మవారు బాలత్రిపురసుందరిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

**పుట్లూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

మండలంలోని అరకటవేముల, సూరేపల్లి గ్రామాల్లో ఎడిఏ చెంగళరాయుడు ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటను పరిశీలించి అందులో కత్తెర పురుగు వాటి యాజమాన్యం పద్ధతులకు రైతులకు వివరించారు. పప్పుశనగ పంట, రబీ పంటల బీమా రైతులే చెల్లించాలన్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు ఈకెవైసి చేయించుకోవాలని ఆయన తెలిచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కాత్యాయిని, ఎఇఓ హరి, విహెచ్ఎ ఆదినారాయణ, ఎహెచ్ఎ శ్రీనివాసులు, ఎంపిఇఓ సుమతి, రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వాలు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త**



సభ్యత్వ నమోదు చేయిస్తున్న దృశ్యం

పట్టణంలోని అంబేద్కర్‌నగర్ 208 బూత్‌లో బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వెళ్లి బిజెపి ఉచిత సభ్యత్వ నమోదు చేయించారు. దేశ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను మహిళలకు ఆయన వివరించారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాల్సిందే

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాల్సిందేనని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్‌బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన, కార్మిక సంఘాల ఆ ధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన నిరసన దీక్షకు బిసి సంక్షేమ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమ ప్రభుత్వం వస్తేనే వెంటనే విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని పలు సందర్భాల్లో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలు గు నెలలు కావస్తున్నా ఇంత వరకు ఉక్కు ప్రైవేటీకరణపై వ్యతిరేకిం చకుండా కనీసం దాని గురించి ఎలాంటి ప్రకటన చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి సురేం ద్రగౌడ్, రాష్ట్ర సహాయ కార్య దర్శి డికె రామలింగ, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువ ర్ధన్,



నిరసన వ్యక్తం చేస్తున్న విబి భాస్కర్‌బాబు తదితరులు

విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవకుమార్, యు వజన విభాగ అధ్యక్షులు మనోజ్ కుమార్ తోపాటు వామ పక్ష నాయకులు, అనుబంధ నాయకులు, విద్యార్థి నాయ కులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేయడం సరికాదు

## తెలుగు యువత జిల్లా అధ్యక్షులు అన్నేరి కిరణ్‌కుమార్

బుక్కరాయసముద్రం అక్టోబర్ 3 ప్రబాతవార్త

శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ పై అసత్య ప్రచారాలు చేయడం సరికాదని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు అన్నేరి కిర ణ్‌కుమార్ అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి కళ్యాణమండంలో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్బంగ కిరణ్‌కుమార్ మ్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏర్పాటై యిన 100 రోజుల్లో నియోజకవర్గంలో అభివృద్ధికి శ్రీకారంచు ట్టారు. అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక కొందరు ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేస్తు_న్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో బుక్కరాయ సముద్రంలో ఎన్నో భూక బ్జా లు, ఇసుక, మట్టి మాఫియా, జరుగుతున్నప్పుడు మీరంత ఎందుకు మాట్లడలేక పోయారు. సొంత పార్టీ నాయకులే అబివృద్ధినిచూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. నారాలోకేష్ యువగళం పాదయా త్రలో యువతకు మంచి ప్రాధాన్యత ఇవ్వాలని, యువత రాజకీయాల్లో రావాలని పిలుపు నిచ్చారు. ఆ పిలుపు మేరకే పార్టీ కార్యక్రమాల్లో యువత చురుగ్గా పా ల్గొంటున్నారు. నియోజక వర్గం ప్రజ లకు ఏ చిన్న సమస్య వచ్చిన ఎమ్మె ల్యే దృష్థికి తీసుక పోయి సమస్య లను పరిష్కరించుకు ంటున్నారు. అభివృద్ధి బాటలో రాష్ట్ర ంలో ఐదవ స్థానంలో శింగనమల నియోజకవర్గం ఉండడం ప్రజలందరు సంతో షాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అన్నేరి కిరణ్ కుమార్‌తోపాటు యువ నాయకులు రాజేంద్రబాబు, మనోజ్, రాగే మోహన్, పోతులయ్య, కూటమి నాయకులు తదితిరులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కిర్‌కుమార్

# మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అనంతపురం, అర్థశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ వినియోగం, రవాణా అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్, డిస్టిక్ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ అనంతపురం జిల్లా వారు పాల్గొని మాదక ద్రవ్యం వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎలా ఉంటాయి.. ? వాటి వినియోగం వల్ల ఆరోగ్యం ఎలా క్షీణించడం జరుగుతుంది. యువత బంగారు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందో వివరించడ ం జరిగింది. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాక ర్‌రెడ్డి మాట్లాడుతూ.. వినియోగం జో లికి పోకుండా యువత జాగ్ర త్త పడాలని సూచించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగ ఇన్ చార్జ్ డాక్టర్ ఎం.బా లాజీ నాయక్, అర్థశాస్త్ర అధ్యాప కులు డాక్టర్ పిఎస్. లక్ష్మి, డాక్టర్ జి.చలపతి, డాక్టర్ బి.రామచం ద్ర, డాక్టర్ ఎన్.వెంకట నారాయ ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




మాదక ద్రవ్యాలపై మాట్లాడుతున్న అతిథులు

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనంతపురంలోని తపోవనంలో వెలసిన శ్రీవేదగాయత్రీ దేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్స వాలు గణపతి పూజ గంగపూజ, గోపూజలతో గురువారం అంగరంగ వైభవంగా భక్తజన సందోహం మధ్య ప్రారంభమైంది. ఈ కార్యక్ర మాన్ని ప్రముఖ పండితులు లక్ష్మిపతి శర్మచే తొమ్మిదిరోజులపాటు ఛండీ పారాయణం ప్రారంభించబడింది. తొలిరోజు అమ్మవారు శ్రీగౌరి దేవి అలంకారంలో భక్త జనులకు దర్శనమందించారు. సాయంత్రం 6 గంటలకు మహాలక్ష్మి నాగరాజు బృందం వారిచే భరతనాట్య ప్రదర్శన కావింపబడింది. శుక్రవారం ఉదయం నూతనంగా నిర్మించిన శ్రీవేద గాయత్రీ సభా మండపం ప్రముఖ పండితులు శ్రీ పంచాంగం సూర్యనారాయణ శాస్త్రిచే ప్రారంభించ బడునని, సాయంత్రం వందలాది సువాసినులచే సామూహికంగా శ్రీ లలితా సహస్రనామ పారాయణంతో కుంకుమార్చన జరుగునని ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్‌విఎస్ ప్రసాద్, ప్ర ధాన కార్యదర్శి రొద్దం అన ంత్ తెతెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధి కారి కెఎన్ జగన్నాథ్, ఉపా ధ్యక్షులు శైలేంద్ర, ఎంవిఎస్ ప్రసాద్, కోఆర్డినేటర్ టి.నాగ రాజు, జా యింట్ సెక్రెటరీ శ్రీధర్ రావు, మేనేజర్ సాయి ప్రసాద్ సభ్య లు సుబ్రహ్మ ణ్యం, హనుమాన్ ప్రసాద్, మహిళా సభ్యులు కమల వెంకటలక్ష్మి, సులలిత మనోరమ, ప్రసన్న లక్ష్మి, సుమ లత తదితరులు పాల్గొన్నారు.



భరతనాట్య సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహాలక్ష్మి నాగరాజు బృందం

# ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే గ్రామ సభ నిర్వహణ

## సర్పంచ్,ఎంపిటిసి,పంచాయితీ కార్యదర్శి,టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,అక్టోబర్ 03 ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీలోని ప్రజల సమస్యలు తెలుసుకోడడానికే గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని అక్కంపల్లి గ్రామ సర్పంచ్ మల్లెల పుష్పవతి లింగమయ్య, రాచానపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి, పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ రఫి, టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, గ్రామ కన్వీనర్ బద్దెల మంజునాథ్, అక్కంపల్లి టిడిపి నాయకులు మస్తాన్ అంజనా ఒడ్డి, తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం రాచాన పల్లి, అక్క ంపల్లి, ఆకుతోటపల్లి గ్రామ పంచాయితీలో పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ రఫి సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. రాచానపల్లి పంచా యితీలో సర్పంచ్, ఉప సర్పంచ్ రాకపోయిన టిడిపి నాయకులతో కలసి కార్య దర్శి, అధికారులు గ్రామ సభ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ గ్రామ పంచాయితీలో గల ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఈ గ్రామ సభలు నిర్వహించేదని కావున గ్రామ సభలకు ప్రజలు అందరు విచ్చేసి వారికి గల సమస్యలను అధికా రులకు తెలియ జేయాలన్నారు. గ్రామ సభలల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పరిశుద్ధ్య సమస్య లను ప్రజలు అధికారుల దృష్టికి తీసుక పోయిన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపిఓ చంద్రకళ, బాలన్న, స్టోర్ డీలర్ పసల ఆదినా రాయణ, టిడిపి నాయకులు ఈశ్వరయ్య, ఈశ్వం రెడ్డి, అల్లీఫిరా, ఓబుళ పతి, బద్దెల మహేష్, సచివాలయ ఉద్యో గులు, రాచానపల్లి పిల్డ్ అసిస్టె ంట్ సతీష్ కుమార్‌రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు.

# సూపర్ చెక్ రికార్డులను పరిశీలించిన జిల్లా వ్యవసాయశాఖధికారి



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవ సాయశాఖదికారి ఉమామహేశ్వరమ్మ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 3 ప్రబాతవార్త

ఖరీఫ్ సాగులో సాగుచేసిన పంట లను ఈ క్రాఫ్ బుకింగ్ నమోదు చేసిన పంటలను జిల్లా వ్యవసాయ శాఖధికారి ఉమామ హేశ్వరమ్మ గురువారం బుక్కరా యసముద్రం మండల పరిదిలోని గ్రామ సచివా లయం లోని వ్యవసాయ ఉద్యాన పట్టుపరిశ్రమ సహాయకులు నమోదు చేసిన పంటల ను పసులూరు, భద్ర ం పల్లి, రెడ్డిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం పంపిన రికార్డుల ప్రకారం ఖచ్చితంగా చేసారా లేదా అని తనిఖీచేశారు. రికార్డుల ప్రకారం పంట నమోదు ఖచ్చితంగా ఉన్నందున సంతృప్తి వ్యక్తంచే శారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయధికారి శ్యామ్ సుందర్‌రెడ్డి, ఉద్యాన వ్యవసాయ సహాయకులు మునికుమార్, జ్యోష్ణ, నేత్రవతి సంబందిత భూమి యజమానులు తదితిరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహాలు సూచనలు పాటిస్తే అదిక దిగుబడులు సాదించవచ్చు



రైతులతో మాట్లడుతున్న వ్యవసాయశాస్త్రవేత్తలు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 3 ప్రబాతవార్త

రైతులు వ్యవసాయ శాస్త్రవేత్_లు అందిచే వాతావరణ వ్యవసా య సహా లు సూచనలు పాటిస్తే అదిక దిగుబడులు సాదించవచ్చు నని రేకులకుంట శాస్త్రవేత్త డాక్టర్ నారాయణస్వామి అన్నారు. గురువారం తాడిపత్రి మండల పరిదిలోని దిగువపల్లె గ్రామంలో పర్యటించి అక్కడి రైతుల నుండి అభిప్రా యాలు సేకరించారు. ఈ సందర్బంగ రైతులు మాట్లడుతూ మాకు ముందు రోజు వర్షం గుర్తించి వాట్సాఫ్‌లో రేకులకుంట నుండి మెసేజ్ రూపంలో రావ డంవల్ల వెంటనే రైతులు తీసుకోవాల్సి న జాగ్రతలు పాటించి, నష్టాన్ని అధిగ మించి మంచి దిగుబడులు సాదిస్తున్నాం అని తెలిపారు. అనంతరం పరిశో దన స్థానం వారు పంపిణీచేసిన విత్తన ఆముదం పంటలను పరిశీలించి కోత కు సిద్దంగా ఉన్నాయి అనితెలియజేశారు. నత్రజని ఎరువులను ఎక్కువగా వా డితే ఆముదంలో దోమ ఎక్కువ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్‌రెడ్డి, డాక్టర్ ఉమాదేవి, ఆదర్శ రైతు సూర్యప్రకాఫ్‌రెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

# కందుకూరు పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

## సర్పంచ్ ప్రశాంత్‌కుమార్,ఎంపిటిసిలు రాగే రేవతి పెద్దప్ప,శారద కోండారెడ్డి. ఉప సర్పంచ్ ఓబిలేసు

అనంతపురం రూరల్,అక్టోబర్ 03 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచాయితీ అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందని ్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఎంపిటిసిలు రాగే రేవతి పెద్దప్ప, శారద కోండారెడ్డి, ఉప సర్పంచ్ ఓబిలేసు తెలిపారు. గురువారం పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన గ్రామంలో ఏమి ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామో ప్రజలకు తెలియజేశారు. అనంతరం గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలను అర్జీల రూపం లో స్వీకరించారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మేము అధికారం లోకి వచ్చి మూడు సంవత్స రాల కాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు నిర్వహించి పంచాయి తీని ఎంతో అభివృద్ధి చేశా మ న్నారు. అనంతరం పంచా యితీ కార్మికులకు దసరా సందర్బంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ ఉద్యోగులు, నాయ కులు, కార్మికులు తదిత రులు పాల్గొన్నారు.



పంచాయితీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం.

# ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోండి



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధిహామీ పనులను ప్రజల ందరూ సద్విని యోగం చేసుకోవాలని ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. గురు వారం మండల కేంద్రం లో ని రామస్వామి దేవాల యంలో 2025-26 ఉపాధి పనులను గుర్తించేందుకు గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎంపిడిఓ నిర్మలా కుమారి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ.. రైతులు కూలీలు, ముందస్తు ఆలోచనతో తమకు ఉపయోగ పడే పనులను గుర్తించా రని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం పిపి విజయ, గ్రామ సర్పంచు నాగమునెమ్మ, ఏపిఓ శ్రీదేవి, పంచాయితీ కార్య దర్శి రామాంజినేయులు, విఆర్ఓ తాత య్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జయ శ్రీ, పశువైద్య సిబ్బంది, ఉపాధిహామీ మేట్లు, కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్బన్‌బ్యాంకు ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం



పూజల్లో పాల్గొన్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ బ్యా ంకు ఆధ్వర్యంలో శరన్నవ రాత్రి ఉత్స వాలు గురు వారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు బా లా త్రిపురసుందరిదేవిగా దర్శన మిచ్చారు. అనంతపురం జిల్లా సహకార అధికారి అరుణకు మారి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీక ొరించారు. అలాగే శ్రీకృష్ణదేవరాయ భవనం ప్రాంగణంలో వెలసిన దేవిశ రన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చారు. సహకార వ్యవస్థలో ఇలాంటి దసరా ఉత్స వాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. జిల్లాలోని అనేక సహ కార సంఘాలు ఈ ఉత్స వాలను సూర్తిగా తీసుకుని సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని ఆమె కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సం స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ మురళీధర్, వైస్‌చైర్మన్ వడ్డే వెంకటాద్రి, గోల్డ్ బాష, పాలకవర్గం సభ్యులు రోళ్ల భాస్కర్, ఎం.చం ద్రశేఖర్, కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి : ఆపస్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

సమగ్ర శిక్షలో పని చేస్తున్న సిఆర్ పిలు, డేటా ఆపరేటర్స్, మెసెంజర్స్ ఎంఐఎస్ కోఆర్డినే టర్స్, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ స్, కెజిబివిలలో పని చేస్తున్న టీచి ంగ్, నాన్ టీచింగ్ ఉద్యోగు ల కు రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెల లుగా జీతాలు అందక ఆర్థికంగా కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యో గులకు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఈ నెల దసరా పండుగ సందర్భ ంగా అనంతపురం జిల్లాలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెండు నెలల జీతాలు చెల్లించాలని, అదే విధంగా ఒకటి, రెండు తేదీలలో జీతాలు పడే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్ర దేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) అనంతపురం జిల్లా అధ్యక్షులు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ప్రభుత్వాన్ని కోరారు.




ఆపస్ నేతలు

# డిపిఓ నాగరాజ్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన కార్యదర్శులు హిదయతుల్లా, మహమ్మద్ రఫి.



డిపిఓ నాగరాజ్ నాయుడుకు పుష్పగుచ్ఛాం అందజేస్తున్న కార్యదర్శులు హిదయతుల్లా, మహమ్మద్ రఫి.

అనంతపురం రూరల్, అక్టోబర్ 03 ప్రభాతవార్త:

అనంత జిల్లా పంచా యితీ రాజ్ శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీక రి ంచిన నాగరాజ్ నాయు డుకు గురువా రంక క్కల పల్లి, కక్కలపల్లికాలనీ, కురు కుంట, కామారుపల్లి, రాచా నపల్లి, అక్కంపల్లి, కొడిమి పంచాయితీ కార్యదర్శులు హిదయతుల్లా, మహమ్మద్ రఫి ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రూరల్ మండల అభివృద్ధికి ప్రోత్స హించాలని డిపిఓను కోరిన్నట్లు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## అనంత రూరల్ డిఎస్పీ టి.వెంకటేషులు



మాట్లాడుతున్న డిఎస్పీ టి.వెంకటేషులు

.శింగనమల, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలో ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడ ితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంత రూరల్ డిఎస్పీ టి.వెంకటేషులు తెలిపా రు. ఆయన గురువారం శింగన మల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. మండల పరిధిలో శాంతి భద్రతలు ఏర్పాటుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే అట్టి వారి వివరాలు తమ దృష్టికి తీసుకురావాలని వివరాలను అందజేసిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కౌలుట్లయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిసి థియేరీ లోయర్ గ్రేడ్ పరీక్ష ఈ నెల 27కు వాయిదా

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

టిటిసి థియేరీ లోయర్ గ్రేడ్ పరీక్ష ఈ నెల 6న జరగాల్సి న పరీక్ష ఎపి టెట్ జులై 2024 పరీక్ష కారణంగా ఈ నెల 27న నిర్వహించడం జరుగు తుందని సంబంధిత టీటీసీ రెగ్యులర్, ఒకసారి విఫలమైన అభ్యర్థులు హాల్ టికెట్లు త్వరలో వెబ్‌సైట్‌లో తెలపబడునని, కావున ఇది గమనించాలని డిఇఓ బి.వరలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# హరిత జిల్లా సాధనకు సిఎన్‌జితో ముందడుగు

( మొదటి పేజీ తరువాయి ) పుట్టపర్తి రూరల్ ప్రాం తంలోని కప్పల బండ వద్ద సిఎన్‌జి డిసియు (గ్యాస్ ఫిల్లింగ్) స్టేషన్‌ను వారు ముఖ్యఅతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా ఆర్.జె.రత్నాకర్ మాట్లాడుతూ, ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ అనంతపురం, కడపలలో సిఎన్‌జి నెట్‌వర్క్ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా పుట్టపర్తిలో గ్యాస్ ఆధారిత సేవలను ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ఈ సదుపాయం కేవలం కార్బన్ పాదముద్రను తగ్గించడ మేకాకుండా రవాణ నెట్‌వర్క్‌ను సైతం మెరుగుపరుస్తుందన్నారు. పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని ప్రోత్స హించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. బావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణ సమతుల్యాన్ని, కాలుష ్యరహిత పరిసరాలు బహుమతిగా అందించేందుకు సమిష్టి కృషి చేయాల న్నారు. హరిత ఇంధన వనరులను ఎంచుకోవడం వల్ల సమాజానికి చాలా ప్రయోజ నాలు చేకూరుతాయన్నారు. జిల్లా ఎస్‌పి వి.రత్న మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా మార్చేందుకు పుట్టపర్తిలో గ్యాస్ ఆధారిత సేవలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రాంరభంతో హరిత జిల్లా వైపు చేసే ప్రయాణంలో మొదటి అడుగు పడిందన్నారు. పోలీసు శాఖ పరంగా గ్యాస్ ఆధారిత సేవల ప్రక్రియ లో భద్రతా పరంగా సిసి కెమెరా లు, మిషనరీ వంటి విష యాల్లో తగిన సహకారం అందిస్తామన్నారు. డిసియు, సిఎన్‌జి సేవల నుప్రజలు విని యోగించుకోవాలని ఎస్‌పి కోరారు. ఏజి అండ్‌పి ప్రథమ సంస్థ డిప్యూటీ హెడ్ చిరాగ్ పటేల్ మాటాల్డఉతూ, పర్యావరణ అనుకూల వ్యవస్థలపై ప్రపంచం ప్రత్యేక దృష్టి పెడు తున్న నేపథ్యంలో భారత దేశం లో హరిత గృహాలు, పర్యావరణ అనుకూల అంశాలకు మార్గం సుగమం చేసేందుకు ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ కట్టుబడి ఉందన్నారు. అధునాథన సిటి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మౌళిక సదుపాయాల వేగవంతమైన విస్తరణ ప్రక్రియ ఈ మిషన్ పట్ల తమ సంస్థకు ఉన్న అంకితభావాన్ని ప్రతిబింభి స్తుందన్నారు. కొత్తగా ప్రారంభించిన సిఎన్‌జి, డిసియు అవుట్‌లెట్ ఈ ప్రాంతానికి కాలుష్య రహిత సహజ వాయువును అందించడంలో మైలు రాయిగా నిలుస్తుం దన్నారు. దాదాపు రూ.22 కోట్ల పెట్టుబడితో సుమారు 24 కిలో మీటర్ల విస్తీర్ణంలో సమగ్ర పైప్‌లైన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ ప్రక్రియ దశల వారీగా మరో 8 నెలలో పూర్తవుతుందన్నారు. గ్యాస్ ఆధారిత సేవల్లో భాగంగా ప్రతి ఇంటి గ్యాస్ లైన్‌ను గరిష్ట సౌలభ్యం అందించే రీతిలో రూపొందించామన్నారు. ఏజి అండ్‌పి ప్రథమ్ సంస్థ సీనియర్ మేనేజ్మెంట్‌బృందం చిరదీప్ దత్త మాట్లాడుతూ, మెరుగైనభద్రత, కనిష్ట నిర్వహణ, జీరో లీకేజీ మొదలైన ఫలితాలు గ్యాస్ ఆధారిత సేవల ద్వారా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఅండ్‌పి ప్రథమ్ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎజిఅండ్‌పి ప్రథమ్ సంస్థ ప్రతినిదులు సిబ్బందితో ఆర్.జె.రత్నాకర్